

త్వరలో వైఎస్ఆర్ ఎఫ్ఎయుకు భూమిపూజ : విసి

కడప అర్బన్ : డిసెంబర్‌లో డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయం నిర్మాణ పనులకు భూమిపూజ, శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అంగీకరించినట్లు డా.డాక్టర్ వైఎస్ఆర్ ఎఎఫ్ఎయూ విసి ఆచార్య బి. ఆంజనేయప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య ఇసి సురేంద్రనాథ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఇడుపులపాయలో ముఖ్య మంత్రిని కలిసి విన్నవించారు. సానుకూలముగా స్పందించి డిసెంబర్‌లో జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు భూమిపూజ కార్యక్రమం చేపట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విసి, రిజిస్ట్రార్లు మాట్లాడుతూ పెండ్లిమర్రి మండలం గంగనపల్లె గ్రామ పంచాయతీ పరిధిలో, వైవీయూ పక్కన 110.36 ఎకరాలను విశ్వవిద్యాలయం నిర్మాణల కోసం ప్రభుత్వం ఇప్పటికే భూమి కేటాయించిందన్నారు. నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం పట్ల వారు ధన్యవాదాలు తెలిపారు. రూ.345 కోట్లతో విశ్వవిద్యాలయ నిర్మాణపనులు చేపట్టనున్నట్లు చెప్పారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ఆశయం

ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి

పోలీసుస్టేషన్ భవనాలు ప్రారంభం



ఆర్‌కె వ్యాలీ పోలీసుస్టేషన్‌ను ప్రారంభిస్తున్న జగన్, స్టేషన్‌లో సంతకం చేస్తున్న సిఎం

ప్రజాశక్తి-వేంపల్లె

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ఆశయమని ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. రెండు రోజుల జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం ఇడుపుల పాయ ఆర్కే వ్యాలీలో రూ1.75 కోట్లతో నిర్మించిన పోలీసు స్టేషన్, రూ.2.75కోట్లతో నిర్మించిన జమ్మలమడుగు పోలీసుస్టేషన్లను ప్రారభించారు. ఇడుపులపాయ నెమళ్ల పార్కు వద్దనున్న ప్రేయర్ హాలులో వేముల మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులతో కలిసి పులివెందుల నియోజకవర్గ అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు కోసం అలుపెరగకుండా శ్రమిస్తున్న వేముల మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులకు ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా సహకారం అందిస్తున్న ప్రజలకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని పేర్కొన్నారు. సమావేశంలో ముందుగా సొంత నియోజకవర్గ ప్రజలపై ఉన్న మమకారం, స్థానిక బంధువులు, స్నేహితులు, సన్నిహితులను ఒకేచోట కలిసిన ఆనందంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నియోజకవర్గ నాయకులను పేరుపేరునా ఆప్యాయంగా పలకరించారు. దివంగత నేత రాజశేఖర్‌రెడ్డి చనిపోయాక మీరంతా అందించిన ప్రోత్సాహం, సహకారం, మనోధైర్యంతో ఈ రోజు ముఖ్యమంత్రిగా మీ ముందు నిలిచి మీ అందరి మేలు కోసం పాటుపడుతున్నానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాడా అభివృద్ధి పనుల పురోగతిపై ముఖ్యమంత్రికి కలెక్టర్ వి.విజయ్ రామరాజు క్లుప్తంగా వివరించారు. వేముల మండలం పరిధిలో పాడా, ఇతర శాఖల ద్వారా జరుగుతున్న మొత్తం అభివృద్ధి పనుల పురోగతిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పాడా ఒఎస్‌డి అనిల్ కుమార్‌రెడ్డి క్షుణ్ణంగా వివరించారు. అనంతరం పలువురు నాయకులు మండలంలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి అంశాలపై ముఖ్యమంత్రికి సలహాలు ఇచ్చారు. పలువురు నాయకులు పలు అంశాలపై వినతి పత్రాలను అంది వ్వడంతో పాటు, నేరుగా ముఖ్యమంత్రికి విన్నవించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ నాలుగున్నర సంవతసర కాలంలో వేముల మండల పరిధిలోని రోడ్లు, డ్రయినేజీలు పనులు పూర్తి అయ్యాయని నల్ల చెరువు దగ్గర బ్రిడ్జి పనులు త్వరితగతిన జరుగ ుతున్నాయని తెలిపారు. పెర్లపాడు దగ్గర వేర్ హౌస్, ఐటిఐ, జూనియర్ కాలేజీలు నూతనంగా నిర్మించడంపై ఆనందం వ్యక్తం చేశారు. వేములలో తిరునాలగుట్ట బాగా అభివృద్ధి చెందిందని తెలిపారు. పెంచికల బసిరెడ్డి కాలువ (పివిసి)లో మొక్కలు పెరిగాయని, డిస్ట్రిబ్యూ టర్లకు క్లీన్ చేయించాలని, సిమెంట్ లైన్ నిర్మించాలని కోరారు. నల్లచె రువు గ్రామం పరిధిలో 1600 ఎకరాలు వున్నాయని అవి పైతట్టు ప్రాంతంలో వుండడం వలన నీరు అందడం లేదని పివిసి ద్వారా లిఫ్ట్ చేయించాలని కోరారు. మండ లంలో 76 సంపులులలో ఐదు పూర్తి అయ్యాయని మొత్తం అభివృ ద్ధి చేస్తే 15 వేల ఎకరాలను సాగు నీటిని అనుకూలంగా వుంటుందన్నారు. పెండ్లూరు చెరువుకు కుడి ఎడమ కాలువ లని ఏర్పాటు చేస్తే 1100 ఎకరాలకు అయకట్టు కిందకి వస్తాయని కోరారు. గాలేరు నగరి కెనాల్ నుండి నారాపల్లి చెరువుకు నీటిని లిఫ్ట్ చేస్తే మరికొన్ని ఎకరాలు సాగు చేయొచ్చని తెలిపారు. వేముల సమీపంలో మినరల్స్ ఎక్కువగా వున్నాయని బైరటీస్,లైమ్ స్టోన్ వంటి ఖనిజాలను సంబందించి ఫ్యాక్టరీలు ఏర్పాటు చేస్తే స్థానికంగా ఉపాధి లభిస్తోందని కోరారు. పత్తికి సీజనల్ క్రాప్ ఇన్సూరెన్స్ వర్తింప జేయాలని, రబీలో మినుములు, పెసర రైతులకు రాయితీలు కల్పించాలని కోరారు. కార్యక్రమం చివరలో ఈ నెల 14 నుండి 20వ తేదీ వరకు జరిగే 56వ గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్‌ను సిఎం విడుదల చేశారు. కడప విమానాశ్రయంలో సిఎంకు నాయకులు వీడ్కోలు పలికారు. సమావేశంలో ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్‌బాషా, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, కడప ఎంపీ అవినాష్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ధనుంజయరెడ్డి, ఒఎస్‌డి కృష్ణ మోహన్‌రెడ్డి, కలెక్టర్ వి.విజయ్ రామరాజు, జెసి గణేష్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ భరద్వాజ్, డిఐజి షేంతల్ కుమార్, ఎస్‌పి సిద్దార్థ్ కౌశల్, కడప నగర పాలక సంస్థ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్, జడ్‌పి చైర్మన్ ఆకెపాటి అమర్నాథ్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఇరగంరెడ్డి తిరుపేల్‌రెడ్డి, నగర మేయర్ కె.సురేష్ బాబు, ఎమ్మెల్సీ ఎం.రామచంద్రారెడ్డి, బద్వేలు ఎమ్మెల్యే దాసరి సుధ, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, కడప ఆర్‌డిఓ మధుసూదన్, పాడా ఒఎస్‌డి అనిల్ కుమార్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ లింగాల ఉషా రాణి, పొల్యూషన్ బోర్డు చైర్మన్ ఎం.శివకృష్ణారెడ్డి పాల్గొన్నారు.



స్టేషన్ లోపలి పరిసరాలను పరిశీలిస్తున్న ముఖ్యమంత్రి

బిజెపిని వ్యతిరేకించే పార్టీలకే సహకారం

- సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

బిజెపికిని వ్యతిరేకించే పార్టీలకే సిపిఎం సహకారం ఉంటుందని జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ తెలిపారు. ఎర్రగుంట్లలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఈనెల 15న 'చలో విజయవాడ'ను విజయవంతం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిందని, లక్ష మందితో 'ప్రజాప్రదర్శన", "బహిరంగ సభ", నిర్వహించబోతున్నామని పేర్కొన్నారు. బహిరంగ సభకు సిపిఎం అఖిలభారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, పోలిట్ బ్యూరో సభ్యులు బి.వి. రాఘవులు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, కేంద్ర కమిటీ సభ్యులు మాజీ శాసనసభ్యులు ఎం.ఎ.గఫూర్ హాజరవుతున్నారని అన్నారు. ఈ బహిరంగ సభలో ప్రధానంగా మూడు డిమాండ్లు సిపిఎం ప్రజల ముందు పెడుతుందన్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి, రాష్ట్ర అసమానతలు లేని అభివృద్ధికి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన ద్రోహాలు, ప్రజల ముందు వెల్లడించును న్నామన్నారు. 2014 రాష్ట్ర విభజన చట్టం, అమలు నోచుకోని ప్రత్యేక హోదా, రాష్ట్రానికి ఇస్తానన్న కేంద్ర ప్రభుత్వ సంస్థలు 42 ఇవ్వకపోవడం, రాజధాని నిర్మాణానికి, రాష్ట్ర లోటు బడ్జెట్‌కు ఇవ్వకపోవడంపై, పోలవరం జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించి పట్టించుకోకపోవడంపై, కడప ఉక్కును కేంద్ర ప్రభుత్వ ఉక్కు పరిశ్రమల నిర్మాణ సంస్థ సెయిల్ ఆధ్వర్యంలో నిర్మిస్తానని రాష్ట్రపతి సాక్షిగా పార్లమెంట్ ఆమోదించి కుంటి సాగులు చెప్పి నిర్మించకపోవడం వంటి అంశాలపై ప్రజలకు నిజాలు, సత్యాలు, వాస్తవాలు, చెప్పి చైతన్యం చేస్తామన్నారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అభివృద్ధి అంటే బట్టన్ నొక్కడం, నవరత్నాలేనని భ్రమ పడతా ఉందని, నూటికి 65 శాతం శాతం ప్రజలు జీవించే 'గ్రామీణ అభివృద్ధి'కి , గ్రామీణ మహిళ ప్రధాన జీవనాధారం పాడి పరిశ్రమ వ్యవసాయం అభివృద్ధి ప్రధానమైందని దాని నిర్లక్ష్యం చేశారన్నారు. పట్టణ అభివృద్ధి అంటే అసంఘటిత కార్మికుల పని, ఉపాధి పరిస్థితులు మెరుగుపరచడం, వారి కూలి, జీతబత్యాలు నేటి ధరలకనుగునంగా అందేటట్టుగా చూడడం, నిత్యవసర వస్తువులు ధరలు అదుపు చేసి, తగ్గించడమేననిది మరిచారన్నారు. కడప జిల్లా నుంచి వందలాది మంది యువతీ యువకులు నవంబర్ 15న చలో విజయవాడ 'ప్రజా రక్షణ భేరి' బహిరంగ సభకు తరలి వెళుతున్నారని తెలిపారు. సిపిఎం ప్రజా ప్రతినిధులు చట్టసభల్లో ఉంటే ప్రజా సమస్యలు చర్చించబడతాయని పార్టీలు ప్రతినిధులు ఉంటే బూతుల వేదికగా మారుతాయని తెలిపారు. బిజెపిపై చిత్తశుద్ధితో పోరాడే వారందరితో సిపిఎం కలిసి పనిచేస్తుందని వెల్లడించారు. **పోరుమామిళ్ల :** ప్రజారక్షణ భేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి భైరవ ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం జిబి నగర్ కాలనీలో సిపిఎం కార్యాలయంలో చలో విజయవాడకు సంబంధించిన వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ దేశంలో రాష్ట్రంలో బిజెపి వైసిపి ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరిస్తూ అసమానతలు లేని అభివృద్ధి కావాలి అంటూ లౌకిక ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం సిపిఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బస్సు యాత్ర రాష్ట్రవ్యాప్తంగా మూడు ప్రాంతాల్లో నిర్వహిస్తోందన్నారు. బస్సు యాత్ర ముగింపు బహిరంగ సభ ఈనెల 15న విజయవాడలో జరగనుందని ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు బీబీ, రవి, మాబు, పార్టీ సభ్యులు ప్రకాశం, వెంకట లక్ష్మమ్మ,మరియమ్మ ఓబులమ్మ పాల్గొన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్

బ్రౌన్‌పై మరింత లోతైన పరిశోధన : విసి



బ్రౌన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వైవీయూ విసి సుధాకర్

ప్రజాశక్తి - కడప అర్బన్

సి.పి.బ్రౌన్ జీవిత సాహిత్యాలపై ఇదివరకు జరిగిన పరిశోధనల కంటే మరింత లోతైన పరిశోధన అవసరం ఉందని, ఆ దిశగా సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం ఆధ్వర్యంలో అధ్యయనం కొనసాగుతుందని యోగివేమన విశ్వవిద్యాలయం విసి ఆచార్య చింతా సుధాకర్ పేర్కొన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో శుక్రవారం 'తెలుగు సూర్యుడు' సి.పి.బ్రౌన్ 225వ జయంతిని నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన విసి ముందుగా పరిశోధన కేంద్రం ప్రాంగణంలోని సి.పి.బ్రౌన్, డాక్టర్ జానమద్ది హనుమచ్ఛాస్త్రి, సి.కె.సంపత్ కుమార్ విగ్రహాలకు అతిథులతో కలసి సమావేశమందిరంలోని సి.పి.బ్రౌన్ చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సి.పి.బ్రౌన్ ఉద్యోగరీత్యా మొట్టమొదట అడుగుపెట్టిన స్థలం కడప కావడం విశేషమని, ఆయన కలెక్టరుకు సహాయకులుగా పనిచేస్తున్నప్పుడే తెలుగు భాషపై పట్టు సంపాదించారన్నారు. ఆయన రెండవసారి ఉద్యోగరీత్యా కడపకు వచ్చినప్పుడు 15 ఎకరాల తోటను, బంగళాను కొని, సుమారు 15 మంది పండితులను పోషించి కడప గడపలోనే ఆయన సాహిత్య యజ్ఞాన్ని నిర్వహించారన్నారు. కార్యక్రమంలో సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య తప్పెట రామప్రసాద రెడ్డి శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ ఆచార్య రాణి సదాశివ మూర్తి, రాయలసీమ ఉద్యమకారుడు భూమన్, తెలుగుశాఖ అధ్యాపకురాలు ఆచార్య దేవారెడ్డి విజయలక్ష్మి, పాల్గొన్న అతిథులను, గ్రంథాలయ నిత్యపాఠకులు కొత్తపల్లి రామాంజనేయులు, ఎ.బాలయ్య, భూపతి రాయల్‌లను నిర్వాహకులు పాల్గొన్నారు. **వేంపల్లె :** ఆంగ్లేయుడైన సిపి బ్రౌన్ తెలుగు భాషోద్ధారకుడని పిసిసి మీడియా ఛైర్మన్ తులసిరెడ్డి అన్నారు. శుక్రవారం వేంపల్లెలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిపి బ్రౌన్ 225వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పిసిసి మీడియా ఛైర్మన్ తులసిరెడ్డి ఘనంగా నివాళు లర్పించారు. కడపలోని బ్రౌన్ ఇంటిని బ్రౌన్ గ్రంథాలయంగా మార్చారని పేర్కొన్నారు. బ్రౌన్ గ్రంథాలయానికి నిధులు విడుదల చేయాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు.

బిసిలకు తీరని అన్యాయం

- రౌండ్ టేబుల్ సమావేశంలో మాజీ మంత్రి నిమ్మల కృష్ణప్ప

ప్రజాశక్తి - కడప అర్బన్

రాష్ట్ర జనాభాలో 55 శాతం ఉన్న బిసిల ఓట్లతో గద్దెనెక్కిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి వారికి తీరని అన్యాయం చేశారని తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి నిమ్మల కృష్ణప్ప విమర్శించారు. నగరంలోని కింగ్స్ ఫంక్షన్ హాల్‌లో టిడిపి బిసి విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం బిసిలకు ప్రభుత్వ నమ్మక ద్రోహం పై, బిసి కుల సంఘాలు, అఖిలపక్షాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వై ఎస్ జగన్మోహన్ రెడ్డి బిసి కులాలను ఉద్ధరించినట్లు కులానికి ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఒక్క పైసా ఇవ్వలేదన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా తెస్తానని ప్రజలను నమ్మబలికి ద్రోహం చేశారని వాపోయారు. జగన్ పై అక్రమార్జన కేసులు ఉన్నాయి కాబట్టే కేంద్రాన్ని ప్రత్యేక హోదాపై నిలదీయలేని పరిస్థితి అన్నారు. దాడి చేసి, రాళ్ళు రువ్వితే వారికి మంత్రి పదవులిస్తున్నారని విమర్శించారు. టిడిపి పాలనలో 9 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి, నిధులు ఇచ్చి బిసిల ఆర్థిక ఎదుగుదలకు ప్రోత్సహించామని ఆయన గుర్తు చేశారు. ప్రతిపక్షంలో ఉన్న నాయకులకు ఎంతో గౌరవం ఉండేదని, జగన్ ప్రభుత్వంలో గౌరవం ఏమాత్రం లేదన్నారు. ఎన్‌టి రామారావు బిసిల రాజకీయ ఎదుగుదలకు అవకాశం ఇచ్చారని, చంద్రబాబు అదే కోవలో కల్పించారని, బిసిల ఐక్యతతో టిడిపిది గెలిపించి రాజకీయంగా ఎదగాలని ఆయన అన్నారు. అనంతరం టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ 2019లో పాలిచ్చే ఆవును కాదని, తన్నే దున్నను తెచ్చు కున్నామని చెప్పారు. కార్పొరేషన్లు ఏర్పాటు చేశారే కానీ ఆ కార్యాలయాల్లో కుర్చీ కూడా లేదన్నారు. జగన్ నిరంకుశ పాలనను బిసిలు అర్థం చేసుకున్నారని అన్నారు. టిడిపి హయాంలో బిసిలు రాజకీయంగా, ఆర్థికంగా ఎదిగారన్నది గుర్తుంచు కోవాలన్నారు. టిటిడి మాజీ చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ బిసిల పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. ఉమ్మడి జిల్లా జనసేన ఇన్చార్జ్ సుంకర శ్రీనివాస్ మాట్లాడుతూ బిసిలనుఓటు బ్యాంకుగా రాజకీయ పార్టీలు వాడుకుంటున్నాయని అన్నారు. కార్యక్రమంలో బాలకృష్ణ యాదవ్, టిడిపి రాష్ట్ర నాయకులు గోవర్ధన్, హరిప్రసాద్, లోక్‌సత్తా పార్టీ దేవర శ్రీకృష్ణ, టిడిపి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మల్లెల లింగారెడ్డి, అఖిలపక్ష పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న టిడిపి మాజీ మంత్రి నిమ్మల కృష్ణప్ప

ముఖ్యమంత్రి దృష్టికి చుక్కల భూముల సమస్యలు

ప్రజాశక్తి -ఖాజీపేట

రైతులు ఎదుర్కొంటున్న చుక్కల భూముల సమస్యను పరిష్కరించాలని ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఖాజీపేట మండల వైసిపి నాయకులు వినతి పత్రం అందజేశారు. శుక్రవారం ఖాజీపేట అగ్రహార సహకార సంఘం అధ్యక్షుడు రాఘవరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ దుగ్గి రెడ్డి మురళీమోహన్ రెడ్డి ముఖ్యమంత్రిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఖాజీపేట మండలంలో రెవెన్యూ సమస్యలు అధికంగా ఉన్నాయని, చుక్కల భూముల సమస్యలు పరిష్కారం కాక రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.



ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేస్తున్న రాఘవరెడ్డి

విజయానికి చిహ్నం దీపావళి

కడప అర్బన్ : విజయానికి చిహ్నం దీపావళి పండుగ అని గురుకుల విద్యాపీఠ్ స్కూల్ సిఇఒ వివేకానంద అన్నారు. శుక్రవారం స్కూల్ ప్రాంగణంలో ముందస్తు దీపావళి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచిపై చెడు గెలవడం దీపావళి విశిష్టత అన్నారు. పండుగను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు కృష్ణుడు, సత్యభామ, నరకాసురుడు వేషధారణతో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో సిఇఒ పల్లవి, ప్రిన్సిపల్ ముని చంద్ర, వైస్ ప్రిన్సిపల్ నరసింహ, క్యాంపస్ ఇంచార్జి సర్వేశ్వర రెడ్డి, ఎఒ ఆకాశ నందన్, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



గురుకుల్ విద్యాపీఠ్‌లో ముందస్తు దీపావళి వేడుకలు

రిజిస్ట్రేషన్ భూములు సైతం ఆక్రమణ

ప్రజాశక్తి- పోరుమామిళ్ల

రంగసముద్రం పంచాయతీలో రిజిస్ట్రేషన్ భూములను సైతం కబ్జాదారులు ఆక్రమించుకుంటుంటే రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారని బిఎస్‌పి బద్వేల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి నుసిమి గౌస్ పీర్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు పట్టణంలోని బ్రాహ్మణవీధికి చెందిన దొడ్డిడి సుబ్బయ్య ఆచారి తన ఆచారి సంఘం నాయకులతో , బంధువులతో గాంధీ విగ్రహం నుంచి ఆర్‌టిసి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ వద్ద భూ కబ్జాదారులకు, రెవెన్యూ అధికారులకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తంచేశారు. అనంతరం డిప్యూటీ తహాశీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొడ్డేడిపల్లి సుబ్బయ్య ఆచారి రంగసముద్రం గ్రామ రెవెన్యూ పొలంలో సర్వే నెంబర్ 1090/1, 1094 గల సర్వే నెంబర్లలో 67 సెంట్లు గల రిజిస్టర్ భూమిని 2007వ సంవత్సరంలో కొన్నారు. అప్పటి నుంచి వారి భూమి వారి ఆధీనంలోనే ఉందని, కొంత కాలం నుంచి భూకబ్జాదారులు భూమిలోకి వారిని అడుగుపెట్టనివ్వకుండా దౌర్జన్యం చేస్తున్నారు. విషయాన్ని రెవెన్యూ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి దొడ్డేటి పల్లి సుబ్బయ్య చారి భూమి సర్వే చేసి ఆ కుటుంబానికి న్యాయం చేయాలని రెవెన్యూ అధికారులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు బహుజన సమాజ్ పార్టీ కార్యనిర్వాహనాదికారి రాజు, ఆచారి సంఘం నాయకులు, భాధితులు పాల్గొన్నారు

మౌలానా ఎడ్యుకేషన్ సొసైటీ సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి - కడప అర్బన్

విజయవాడలోని భవానిపురం, హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉర్దూ అకాడమీ కార్యాలయంలో భారతదేశం ప్రప్రథమ విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి ఉత్సవాలు, జాతీయ విద్య దినోత్సవం శుభ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్, సెక్రటరీ షేక్ మస్తాన్ వలి, కడప నగరానికి చెందిన మౌలానా ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు షేక్. అబ్దుల్ షబ్బీర్‌ను ఘనంగా సన్మానించి, ప్రశంసపత్రం ను అందజేసి, ప్రత్యేకవంగా అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్, సెక్రటరీ షేక్ మస్తాన్‌వలి మాట్లాడుతూ చిన్ననాటి నుంచే సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, ప్రత్యేకంగా కడప నుంచి న్యూఢిల్లీ వరకు సామూజిక సేవల పై సైకిల్ సాహసాయాత్ర చేశారన్నారు. 20 సంవత్సరాల నుంచి షబ్బీర్ అందిస్తున్న సేవలు యువతకు ఆదర్శనీయమన్నారు. యువత సమాజంలో ఉన్నత సేవలు అందించి, తల్లిదండ్రులకు భారతదేశానికి మంచి పేరు తీసుకోరావాలన్నారు.



క్రీడాకారులను అభినందిస్తున్న అనీష్ దర్బారి

జాతీయ స్థాయి చెస్ పోటీల్లో రాణించాలి

ప్రజాశక్తి - కడప

ఆంధ్రప్రదేశ్ పోస్టల్ చెస్ సెలక్షన్ ట్రైల్స్ టోర్నమెంట్‌లో ప్రతిభ ఘనపరిచి ఎంపికైన క్రీడాకారులు జాతీయ స్థాయిలోనూ బాగా ఆడి ఎపి పోస్టల్ సర్కిల్‌కు గుర్తింపు తీసుకురావాలని పోస్టల్ డివిజన్ సూపరింటెండెంట్ జి. రాజేష్ అన్నారు. శుక్రవారం కడప నగరంలోని మస్తాన్ వల్లి వీధిలో అనీష్ దర్బారి చెస్ అకాడమీలో ఆంధ్రప్రదేశ్ పోస్టల్ చెస్ సెలక్షన్ ట్రయల్స్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంటులో విజయవాడ, ఒంగోలు, శ్రీకాళహస్తి, ప్రొద్దుటూరు, తిరుపతి , కడప డివిజన్ల నుంచి 16 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఐదు రౌండ్లతో పాటు లీక్ పద్ధతిలో జరిగిన ఈ టోర్నమెంట్ లో విజేతగా మొదటి స్థానంలో తిరుపతి డివిజన్ వాయల్పాడుకు చెందిన వి. సతీష్ కుమార్ నిలిచాడు. ద్వితీయ స్థానంలో విజయవాడ డివిజన్‌కు చెందిన నాగేశ్వం రావు, తృతీయ స్థానంలో విజయవాడ అకౌంట్స్ ఆఫీస్‌కు చెందిన రావు పూడి ధనుంజయ్ నిలిచారు. నాలుగవ స్థానంలో ఎం. ఎస్. ఎస్. శర్మ, ఐదవ స్థానంలో తిరుపతి డివిజన్ కాళహస్తికి చెందిన శ్యాం కుమార్ దమ్ము నిలిచారు.

విద్యార్థులకు స్వీట్లు పంపిణీ

ప్రజాశక్తి -కడప అర్బన్

నగరంలోని శాంతినగర్ యుపి స్కూల్ లో కడప ఉమ్మడి జిల్లా మాజీ సైనికుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం 350 మంది విద్యార్థులకు విద్యాసామగ్రి, స్వీట్లను దీపావళి పండుగ సందర్భంగా పంపిణీ చేశారు. దీపావళి శుభాకాంక్షలతో వారి ఉన్నత భవిష్యత్తును ఆకాంక్షించారు. కార్యక్రమంలో సైనిక సంఘం అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, జనరల్ సెక్రెటరీ బి.వి. గోపాల్ రెడ్డి, కె.ఎస్ సుధాకర్ రెడ్డి, కెప్టెన్ జానకిరామ్ పాల్గొన్నారు.



విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేస్తున్న లక్ష్మీనారాయణ

ఎస్‌పి కార్యాలయంలో కానిస్టేబుల్ ఆత్మహత్య

ప్రజాశక్తి-రాయచోటి టౌన్



మృతి చెందిన కానిస్టేబుల్ రవి

కుటుంబ కలహాలు, అనారోగ్య సమస్యతో తీవ్ర మనస్థాపానికి గురై తాను పనిచేస్తున్న కార్యాల యంలోనే ఓ కానిస్టేబుల్ శుక్రవారం ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటిలోని ఎస్‌పి కార్యాలయంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే...కడప జిల్లా పోరుమామిళ్ళ మండల కేంద్రంలోని శ్రీరామ్‌నగర్ కాలనీకి చెందిన కవలకుంట్ల రవి అనే 2009 బ్యాచ్‌కు చెందిన సివిల్ కానిస్టేబుల్ సంవత్సరం నుంచి అన్నమయ్య జిల్లా ఎస్‌పి కార్యాలయంలోని డిసిఆర్‌బి అనే ఓవింగ్‌లో పని చేస్తున్నాడు. గత కొంత కాలంగా రవి కుటుంబ కలహాలు, అనారోగ్య సమస్యతో బాధపడుతూ తీవ్ర మనస్థాపానికి గురై తాను పని చేసే కార్యాలయంలోనే ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు సొంత ఊరులో ఉండడంతో రవి ఎస్‌పి కార్యాలయంలోనే ఉంటూ హోటల్‌ల్లో తింటూ ఆఫీసులోనే నిద్రిస్తూవచ్చారు. తెల్లవారిన కూడా ఆఫీసు తలుపులు తీయకపోవడంతో కార్యాలయానికి వచ్చిన తోటి సిబ్బంది తలుపును ఇనుప రాడ్డు సహాయంతో బద్దలు కొట్టి లోపలికి వెళ్లి చూసే సరికి కానిస్టేబుల్ రవి ఉరి వేసుకొని వేలాడుతూ ఉన్నాడు. వెంటనే సిబ్బంది కిందకు దింపి హుటాహుటిన రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరిక్షించి రవి మృతి చెందినట్లు నిర్ధారించారు. రవి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం అక్కడ నుండి మార్చురీలోకి తరలించారు. మృతునికి భార్య, కుమార్తె ఉన్నారు. కుటుంబ కలహాలు అనారోగ్య సమస్యతోనే రవి ఆత్మహత్యకు కారణమైవుంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ సంఘటనపై రాయచోటి డిఎస్‌పి మహబూబ్ బాషా ఆరా తీశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

12న ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

ప్రజాశక్తి - కడప అర్బన్

లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య అధ్యక్షులు పోతుల వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం బ్రాహ్మణ వీధిలోని వృద్ధాశ్రమం సమీపంలో ఉన్నఅల్ హబీబా విద్యా సంస్థల ఆవరణలో 10.00 గంటల నుంచి ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించనున్నామని కార్యదర్శి కొండూరు జనార్దన్ రాజు, కోశాధికారి దేవతి రవీంద్రనాథ్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. దేవ వైద్యుడు ధన్వంతరి జయంతి, ప్రపంచ ఆరోగ్య దినోత్సవాలను పురస్కరించుకుని కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. నగరానికి చెందిన నాగ రవితేజ ఆయుర్వేదిక్ మందుల దుకాణ నిర్వాహకులు గుంటి విజయ్ కుమార్ బాబు ఆధ్వర్యంలో శిబిరానికి ప్రముఖులైన ఆయుర్వేద వైద్య నిపుణులు హాజరవుతారని తెలిపారు. వైద్య పరీక్షలతోపాటు ప్రాథమిక చికిత్సకు అవసరమైన మందులను ఉచితంగా ఇవ్వనున్నారని పేర్కొన్నారు.

ముగిసిన వైవీయూ బిఇడి పరీక్షలు

ప్రజాశక్తి -కడప అర్బన్

యోగి వేమన విశ్వవిద్యాలయం పరిధిలో జిల్లా వ్యాప్తంగా ఈనెల 6 నుంచి ప్రారంభమైన బిఎడ్ రెండవ సెమిస్టర్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. శుక్రవారం విశ్వవిద్యాలయం హై పవర్ కమిటీ సభ్యులు ఆచార్య విజయ రాఘవ ప్రసాద్ అకస్మికంగా తనిఖీ చేశారు. నగరంలోని పలు పరీక్ష కేంద్రాల్లో నిర్వహణను ప్రత్యక్షంగా పరిశీలించారు. పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఈశ్వర్ రెడ్డి పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించామని తెలిపారు.



షెడ్డును ప్రారంభిస్తున్న కల్లూరి రాజేశ్వరి, రమణారెడ్డి

పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-కాశినాయన

మండలంలోని పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి తమ వంతు కృషి చేస్తున్నామని బద్వేల్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కల్లూరి రాజేశ్వరి, వైస్ చైర్మన్ కల్లూరి రమణారెడ్డి తెలిపారు. వారు తమ సొంత డబ్బు రూ. 5 లక్షలతో మండల కేంద్రమైన నరసాపురంలోని జడ్‌పి హైస్కూల్‌లో విద్యార్థులు మధ్యాహ్నం భోజనం తినేందుకు ఒక పెద్ద షెడ్డు ఏర్పాటు చేశారు. శుక్రవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మధ్యాహ్న భోజనాన్ని ఎండలో, తరగతి గదిలో తినకుండా ప్రత్యేకంగా గదిలో తినాలనే ఉద్దేశంతో షెడ్డును ఏర్పాటు చేశామని చెప్పారు పిల్లలు చాలా పరిశుభ్రంగా ఉంచుకొని చక్కగా వాడుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో మిద్దెల గ్రామ సర్పంచ్ రమణారెడ్డి, వైసిపి నాయకులు హనుమంతురెడ్డి, జగన్మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

చెన్నూరు : స్థానిక సరస్వతి నగర్‌లో నివాసం ఉంటున్న చింతల రాజ్ అనారోగ్యంతో మృతి చెందారు. అతని కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్థిక సాయం లభించింది. తక్షణమే రూ. పదివేలను వారి కుటుంబ సభ్యులకు ఎంపిపి చీర్ల సురేష్ యాదవ్, సర్పంచ్ కళ్యాణ్, వైసిపి నాయకులు పేరు సోమల మునయ్య, వార్డు సభ్యులు అన్నమయ్య, యువ నాయకులు సాయి పవన్ కుమార్ రెడ్డి(పండు), సచివాలయ సిబ్బంది చైతన్య పాల్గొన్నారు.

ధ్వని, వాయు కాలుష్యాన్ని నివారిద్దాం

వల్లూరు : దీపావళి అంటే ధ్వని వాయు కాలుష్యం లేకుండా దీపాలు వెలిగించి నిర్వహించుకోవాలని కడప పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇఇ అశోక్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని వల్లూరులో జిల్లా ఆంధ్ర ప్రదేశ్ కాలుష్యం యంత్రమండలి శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కలిగించారు. ఆయన మాట్లాడుతూ దీపావళి పండుగ మొతలతో కాకుండా దీపాలు వెలుగులో జరుపుకుందామని, వాయు కాలుష్యాన్ని నివారిద్దామని, పర్యావరణాన్ని మనమందరం కాపాడుకుందామని అని కళాజాతర వారు ప్రజలకు చాలా చక్కగా అర్థమయ్యే రీతిలో పాటల ద్వారా మాటల ద్వారా ప్రజలకు తెలియజేశారు. కార్యక్రమంలో కడప పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఎఇ అనిల్ కుమార్ రెడ్డి, కళాజాతా బృందం సింగర్ వినోద్‌కుమార్, డప్పు మహేష్ , వెంకటేష్ పాల్గొన్నారు.



ఎంపికైన విద్యార్థులతో హెచ్‌ఎం అశ్వర్థరెడ్డి, ఉపాధ్యాయులు

రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-అట్లూరు

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్‌లో భాగంగా వివిధ విభాగాల్లో నిర్వహించబోయే రాష్ట్రస్థాయి పోటీలకు స్థానిక జిల్లాపరిషత్ హై స్కూల్‌కు చెందిన ఐదుగురు విద్యార్థులు ఎంపికయ్యారని హెచ్‌ఎం అశ్వర్థరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గుంటూరులో నిర్వహించే రాష్ట్రస్థాయి మల్కంబ్ అండర్ -14 జట్టుకు వేణుగోపాల్, అండర్-17 జట్టుకు హరిచరన్, బాలికల అండర్ -17లో స్వాతి లక్ష్మి ఎంపికయ్యారని తెలిపారు. ఈ నెల 19 న నంద్యాలలో జరిగే బేస్ బాల్ అండర్-14 జట్టుకు కృష్ణ హేమంత్ , నెట్బాల్ అండర్ -14 జట్టుకు జస్వంత్ ఎపికయ్యారని పేర్కొన్నారు. విద్యార్థుల ఎంపికపై వ్యాయామ ఉపాధ్యాయులు రమేష్ యాదవ్ ఉపాధ్యాయ బృందం విద్యాధర్ ,వెంకటసుబ్బయ్య, శ్రీదేవి, అయ్యవారప్ప, వెంకటేష్, గౌరీశంకర్, చంద్రకళ, ఇందిరా, వెంకటలక్ష్మి, తులసి, బాబు హర్షం వ్యక్తం చేశారు.

అయ్యప్ప స్వాములకు అన్నదానం

ప్రజాశక్తి పులివెందుల రూరల్



అన్నదానం చేస్తున్న మహేశ్వర్‌రెడ్డి

పట్టణంలోని శివాలయంలో శుక్రవారం అయ్యప్ప స్వాములకు తుమ్మలపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ గజ్జల అనూష మహేశ్వర్ రెడ్డి కుమార్తె గంగా వర్షిక జన్మదిన సందర్భంగా దాదాపు 600 పైగా అయ్యప్ప స్వాములకు అన్నదానం చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా తన కుమార్తె పుట్టినరోజున ఏదో ఒక సేవ కార్యక్రమం చేస్తూ ఉంటామని, ఇందులో భాగంగానే అయ్యప్ప స్వాములు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామని తెలిపారు.

ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

ప్రొద్దుటూరు : కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నాయని, వాటిని తిప్పికొట్టాలని సిపిఎం నాయకులు సత్యనారాయణ అన్నారు. ఈ నెల 15న ప్రజారక్షణభేరి ఛలో విజయవాడ సందర్భంగా శుక్రవారం స్థానిక శివాలయం సర్కిల్‌లో కరపత్రాలను విడుదల చేసి ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనకు నిరసనగా సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మూడు బృందాలుగా బస్సు యాత్రలు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో సిఐటియు కార్యదర్శి విజయకుమార్, నాయకులు రమేష్, బాలసుబ్బయ్య, ఓబయ్య, శేఖర్, శీను, చంద్రారెడ్డి, శివ పాల్గొన్నారు.

టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్తగా ఉండండి

పులివెందుల టౌన్ : టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్త వహించాలని మున్సిపల్ వైసిపి చైర్మన్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ అన్నారు. శుక్రవారం స్వచ్ఛ దీవాళి- శుభ దీవాళి కార్యక్రమంలో భాగంగా ప్రశాంతి నగర్ సచివాలయంలో దీపావళి దీపాల పండుగ అని ,గ్రీన్ క్రాకర్స్ వాడాలని, టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడము అని, క్లీన్ అండ్ గ్రీన్ దీపావళి జరుపుకుంటామని, ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ హఫీజుల్లా, కమిషనర్ వి.వి నరసింహారెడ్డి , సివిల్ సప్లై డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి, కౌన్సిల్లర్లు పాల్గొన్నారు.

టిడిపి గూటికి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్

ప్రజాశక్తి - చాపాడు

మైదుకూరు టిడిపి ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో వైసిపి నుంచి తెలుగుదేశం పార్టీలోకి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బిపి సుధాకర్ రెడ్డి , శ్రీకాంత్‌తో పాటు వారి అనుచర వర్గం భారీగా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ సుధాకర్ మళ్లీ సొంత గూటికి రావడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. పార్టీలో వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. బిపి సుధాకర్ మాట్లాడుతూ పుట్టా సుధాకర్ యాదవ్ పట్టుదల, అభివృద్ధి పైనే దృష్టి ఉన్నవారు. పుట్ట నాయకత్వంలో పనిచేసేందుకు పార్టీలోకి వచ్చామన్నారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు దాసరి బాబు, మండలశాఖ అధ్యక్షులు అన్నవరం సుధాకర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆశాజనకంగా ఆరుతడి పంటలు

ప్రజాశక్తి - చాపాడు



సాగులో ఉన్న జొన్న పంట

మండల పరిధిలో రబీలో పంటగా సాగు చేసిన జొన్న, మినుము పంటలు ఆశాజనకంగా ఉన్నాయి. ఈ ఏడాది కెసి కాలువకు ఖరీఫ్‌లో నీరు విడుదల కాకపోవడంతో వరి సాగుకు విరామం ప్రకటించి ఆరుతడి పంటలను సాగు చేపడుతున్నారు. అక్టోబర్ నుంచి ఇప్పటి వరకు రైతులు పంటలను సాగు చేస్తున్నారు. ప్రస్తుతం పంట వివిధ దశలో ఉంది. మండల పరిధిలోని సిద్ధారెడ్డిపల్లి, సోమాపురం, విశ్వనాధపురం, బద్రిపల్లి, చియ్యపాడు, సీతారామపురం, అల్లాడుపల్లె, వెంగన్న గారి పల్లె, చెండ్లూరు, రేపల్లె గ్రామాల పరిధిలో 10వేల ఎకరాలలో రైతులు పంటను సాగు చేశారు. జనవరి చివరికి ఎక్కువ భాగం నూర్పిడికి వస్తుందని రైతులు పేర్కొంటున్నారు. కుందూ, పెన్నా పరిధిలో వరి పంట నూర్పిడి చేపతున్నారు. కొందరు వరి, మరి కొందరు నూగు, దోస పంట సాగు చేపట్టేందుకు సిద్ధపడుతున్నారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో సాగు చేసిన వరి పంట దిగుబడి, ధరలు ఆశాజనకంగా ఉందని రైతులు పేర్కొంటున్నారు. పంట పొలాల్లో నూర్పిడి చేసిన వెంటనే పుట్టి (8బస్తాలు) రూ. 13వేలు ధర పలుకుతున్నాయని సూచిస్తున్నారు. ప్రస్తుతం సాగుచేసిన ఆరుతడి పంటలు మంచి దిగుబడి వస్తే రూపాయలు సంపాదించుకోవచ్చు అని రైతులు పేర్కొంటున్నారు. కెసి కెనాల్ పరిధిలో ఆరుతడి పంటలకు రెండు దఫాలుగా నీరు విడుదల చేస్తే పంట పూర్తి అవుతుందని రైతులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం మొదటి విడత నీటి తడులు వేస్తున్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



సింహాద్రిపురం : మాట్లాడుతున్న మండల ఉపాధ్యక్షులు దేవిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి

ప్రజాశక్తి - చాపాడు

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఎంపిపి టి.లక్షుమయ్య సూచించారు. మండల పరిధిలోని అయ్యవారిపల్లెలో శుక్రవారం 'ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమాన్ని సచివాలయంలో నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపిఎ, మండల కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి, గృహసారథుల మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వనివి కూడా అమలు చేశారన్నారు. అయ్యవారిపల్లె సచివాలయ పరిధిలో అభివృద్ధి, సంక్షేమానికి రూ. 13 కోట్లు వినియోగించారని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలన్నారు. ప్రతి ఇంటకీ వెళ్లి పది ప్రశ్నల నియమావళిని చదివి సమాధానాలను నమోదు చేయాలన్నారు. సచివాలయాల కన్వీనర్లు, గృహ సారథులు, వాలంటర్లు సమన్వయంతో జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ శ్రీధర్ నాయుడు, ఇఒపిఆర్‌డి రాధాకృష్ణ వేణి, ఎంపిటిసి సి.రమాదేవి, పంచాయతీ కార్యదర్శి శ్రీనువాసుల రెడ్డి, వేణు, సచివాలయ సిబ్బంది, వైసిపి నాయకులు మాధవ్ రెడ్డి, జయ సుబ్బారెడ్డి, సచివాలయ కన్వీనర్‌లు, నాయకులు, కార్యకర్తలు, వాలింటర్లు పాల్గొన్నారు.

ముద్దనూరు : స్థానిక పాత బస్టాండ్ కూడలిలో ఏర్పాటు చేసిన వైసిపి జెండా ఎగురవేశారు. అనంతరం మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో మండల సచివాలయాల కన్వీనర్ చింతాటి సుమంత్ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం సచివాలయం -2 వద్ద 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి మునిరాజా రెడ్డి, కడప జిల్లా నాయీబ్రాహ్మణ అధ్యక్షులు గురప్ప, మాజీ ఎంపిటిసి వరదారెడ్డి, వైసిపి నాయకులు డాక్టర్ నవజ్యోత్ రెడ్డి, ఉప సర్పంచ్ వీరాంజనేయ రెడ్డి, ఎంపిటిసి జెడి ఇంద్రాణి, ఎంపిడిఒ సూర్య నారాయణ రెడ్డి, ఇఒపిఆర్‌డి వీర భద్రుడు,సెక్రటరీ నరసింహులు పాల్గొన్నారు. **ఎర్రగుంట్ల :** రాష్ట్రంలోని పేదల సంక్షేమ ధ్యేయంగా వైసిపి ప్రభుత్వం పాలన చేస్తోందని జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని మాలెపాడు గ్రామంలో శుక్రవారం నిర్వహించిన 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే'కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. కార్యక్రమంలో మండల జడ్పిటిసి తమ్మిశెట్టి బాలయ్య, సర్పంచ్ శకుంతలమ్మ, ఎంపిడిఒ రంతుల్లయ్య , నాయకులు రామచంద్రారెడ్డి, సుధాకర్ రెడ్డి, సుబ్బారెడ్డి, నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **దువ్వూరు :** స్థానిక సచివాలయ పరిధిలో వైసిపి నాయకులు శెట్టిపల్లి నాగిరెడ్డి ఆధ్వర్యంలో 'జగన్ ఎందుకంటే' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిపి కానాల జయచంద్ర రెడ్డి, జడ్‌పిటిసి మేరువా కృష్ణయ్య, ఎంపిడిఒ జగదీశ్వర్ రెడ్డి మైదుకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీమన్నారాయణ, మదిన దస్తగిరి, వివి స్వామి, నాయకులు పాల్గొన్నారు. **సింహాద్రిపురం :** ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత వైసిపి ప్రభుత్వాన్ని దేనని మండల ఉపాధ్యక్షుడు దేవి రెడ్డి శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన సింహాద్రిపురంలో 'ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలి', 'మా నమ్మకం నువ్వే జగనన్న' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిపి అరుణ, మండల వ్యవసాయ శాఖ సలహా మండలి అధ్యక్షులు వెన్నపూస అరవింద్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ వెన్నపూస రామ్మోహన్ రెడ్డి, వైసిపి నాయకులు బి.ఎన్.బ్రహ్మానందరెడ్డి, ఇఒపిఆర్‌డి పద్మనాభ రెడ్డి, రాష్ట్ర డైరెక్టర్ కిషోర్ రెడ్డి, కొత్తపల్లి విజయభాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

ఎంవిఆర్ ఆర్‌టిపిపిగా మార్చడం ఆనందకరం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ఆర్‌టిపిపిని డాక్టర్ ఎంవిఆర్ ఆర్‌టిపిపిగా మార్చడం ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎంవి రమణారెడ్డి కుటుంబానికి ఆనందకరమని ఆప్కాబ్ చైర్‌పర్సన్ మల్లెల ఝాన్సీ రాణి, ప్రొద్దుటూరు మాజీ ఉపమండలాధ్యక్షుడు మల్లెల రాజారామ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక రూరల్ పరిధిలో రాయవరంలోని వారి నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కడప జిల్లాలో ఉన్న రాయలసీమ థర్మల్ పవర్ ప్లాంట్ పేరును ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే మల్లెల రమణారెడ్డి పేరుతో కలిపి నామకరణం చేయడం ఆనందకరమని, ఇందుకు సంబంధించిన జిఒ విడుదల చేసిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి, కృషి చేసిన ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి, ఎంపి అవినాష్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాష, ఉమ్మడి కడప జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రామచంద్రయ్య, రమేష్ యాదవ్, జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథ రెడ్డి, సహకరించిన అజయ్ కల్లెం, ధనుంజయ రెడ్డి, తదితరులకు ఎంవిఆర్ కుటుంబ సభ్యుల తరపున ధన్యవాదాలు తెలిపారు. రాయలసీమ ప్రాంతం పైన ఎంవిఆర్‌కు ఎంత ప్రేమో ఇక్కడి ప్రజలకు తెలుసని గుర్తు చేశారు. ఆర్‌టిపిపి ద్వారా ప్రత్యక్షంగా 3500 మందికి, ఫ్లయాష్ బ్రిక్స్ పరిశ్రమలు, ట్రాన్స్పోర్ట్ ద్వారా పరోక్షంగా వందలాది మందికి ఉపాధి లభించిందని తెలిపారు.



మాట్లాడుతున్న ఆప్కాబ్ చైర్‌పర్సన్ ఝాన్సీరాణి, మాజీ వైస్ ఎంపిపి రాజారామ్‌రెడ్డి

రాయలసీమకు దక్కిన గౌరవం

రెండవ తరం రాయలసీమ ఉద్యమ నేత, రాయలసీమ హక్కుల కోసం జీవితాంతం కృషిచేసిన మాజీ ఎమ్మెల్యే దివంగత డాక్టర్ ఎం.వి రమణారెడ్డి పేరును ఆర్‌టిపిపికి పెట్టడం రాయలసీమకు దక్కిన గౌరవమని, రాయలసీమ పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ములపాకు ప్రతాపరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డాక్టర్ ఎంవి రమణారెడ్డి రాయలసీమలో రైల్వే జోన్ గుంతకల్లులో ఏర్పాటు చేయాలని మూడు లక్షల కరపత్రాలు ముద్రించారని తెలిపారు. తన మానస పుత్రికలు అయినటువంటి గాలేరు నగరి, హంద్రీనీవా ప్రాజెక్టులను పూర్తి చేయాలని అడిగారని, ఆంధ్ర ప్రాంతంతో కలిసి ఉంటే రాయలసీమ మనగడ అసాధ్యమని, రాయలసీమ కోసం తను రాసిన రాయలసీమ కన్నీటి గాథ పుస్తకంలో చెప్పారన్నారు.

ప్రొద్దుటూరు : కీ.శే. డాక్టర్ యం.వి.రమణారెడ్డి సూచనలు అమలు పరిస్తే రాయలసీమ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ఉపాధ్యాయసంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. రాయలసీమ థర్మల్‌పవర్ ప్లాంట్‌పేరును డాక్టర్ ఎంవిఆర్ రాయలసీమ థర్మల్ పవర్ ప్లాంట్‌గాపేరుమారుస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షణీయమన్నారు. ఆయన ఆశయాలను అమలు పరిస్తే రాయలసీమ సస్యశ్యామలంగా మారడంతోపాటు ఆర్థిక అభివృద్ధి కూడా సాధిస్తుందని తెలిపారు.

మంచినీరు అందించడమే లక్ష్యం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-ప్రొద్దుటూరు

దాదాపు ఒకటిన్నర దశాబ్దకాలంగా ప్రొద్దుటూరు ప్రజలు తాగునీరందక ఇక్కట్లు ఎదుర్కొంటున్నారని, బిందెడు నీటి కోసం నిద్ర కళ్లతో ఎదురుచూస్తూ పలు ఇక్కట్లను ఎదుర్కొంటున్నారని, ఇకపై ఈ కష్టాలు ఉండవని తాగునీటితోపాటు మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యమని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాదరెడ్డి అన్నారు. అమృత్‌పథకం కింద రూ.150కోట్లతో చేపట్టిన పనులు తుదిదశకు వచ్చిన సందర్భంగా బొల్లవరంలో శుక్రవారం ప్యాచింగ్ పనులను పరిశీలించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. తెలుగుదేశం నాయకులు అటకెక్కించిన పథకాన్ని ప్రజల సౌకర్యార్థం తాను శ్రమించి పూర్తి చేశానన్నారు. ఆర్‌అండ్‌బి పబ్లిక్‌హెల్త్ మున్సిపాల్టీ జాతీయరహదారి ప్రభుత్వ శాఖలను సమన్వయపరచి పనులు పూర్తి చేశామన్నారు. ఈ నెలాఖరు నాటికి పట్టణంలోని 41వార్డు ప్రజలకు సంపూర్ణంగా నీటిని సరఫరా చేయడంతో పాటు రహదారిని కూడా అందంగా తయారు చేసి ప్రజలకు అందుబాటులోనికి తెస్తామన్నారు. శ్రీశైలండ్యామ్‌లో నీరున్నంతవరకు ప్రొద్దుటూరు ప్రజలకు నీరు సరఫరా అవుతూనే ఉంటుందన్నారు. రూ.1.30కోట్లతో రోడ్డుపనులు పూర్తి చేస్తామని తెలిపారు. ప్రజలకు మంచిచేసే ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయలేని ప్రొద్దుటూరు టిడిపి నాయకులు అసమర్థులన్నారు. ప్రజాసమస్యల పరిష్కారం పట్ల వారికి చిత్తశుద్ధిలేదన్నారు. ప్రజల మఖాల్లో వారికి ఓట్లు కనిపిస్తాయని, తనకు కష్టాలు కన్నీళ్లు కన్పిస్తున్నాయని చెప్పారు. ప్రజలు అబివృద్ధి చేసే నాయకులను గుర్తించాలని ఎమ్మెల్యే రాచమల్లు అన్నారు.



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న భూపేష్‌రెడ్డి

టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి : భూపేష్‌రెడ్డి

ప్రజాశక్తి - ముద్దనూరు

టిడిపితోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని జమ్మలమడుగు టిడిపి ఇన్‌ఛార్జి భూపేష్ సుబ్బరామిరెడ్డి అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శుక్రవారం కార్యకర్తలకు భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. రాష్ట్ర ప్రయోజనం ప్రజల సంక్షేమం టిడిపి ప్రభుత్వం లోనే సాధ్యం అన్నారు. చంద్రబాబు నాయుడు ప్రకటించిన పథకాలు ప్రతి ఒక్కరికీ తెలిసేలా 'ప్రతి ఇంటికి టిడిపి' కార్యక్రమం చేపట్టారన్నారు. టిడిపి మేనిఫెస్టోలోని పథకాలను బూత్ లెవెల్ స్థాయిలో బూత్, క్లస్టర్,యూనిట్ ఇన్‌ఛార్జులు, నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో ప్రతి ఇంటింటికి వెళ్లి టిడిపి అమలు చేసే పథకాల గురించి ప్రజలకు వివరించాలన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వచ్చేందుకు దిశ నిర్దేశం చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు శివరామి రెడ్డి,నాయకులు రామ కృష్ణారెడ్డి పాల్గొన్నారు. **పెద్దముడియం :** మండలంలోని మేడిదిన్నె గ్రామంలో శుక్రవారం ఎ జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి భూపేష్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని కొత్త, పాత టిడిపి నాయకులకుతో మాట్లాడారు. రానున్న 2024 ఎన్నికలలో టిడిపి జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని ప్రతి టిడిపి కార్యకర్తకు అనునిత్యం వెన్నంటే ఉంటానని, వారి అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ శివ నాథరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జమ్మాపురం రమణారెడ్డి, ఋషికేశ్వర్ రెడ్డి, వెంకటేష్, పెద్దయ్య, చిన్న పెద్దయ్య, పాపన్న, సురేంద్ర బాబు, నాగరాజు, శ్రీనివాసులు, పెద్ద గంగాధర్, గంగాధర్, చిన్న బాలు, రాముడు, సుబ్బరాయుడు, హరి ప్రసాద్, బోడెన్న, చిన్నపసుల శ్రీనివాసులు రెడ్డి, శ్రీనివాసులు, మల్లికార్జున రాజు తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు మేడిదిన్నె గ్రామస్తులు పాల్గొన్నారు.

పంట నమోదుతో రైతులకు ప్రయోజనం

ప్రజాశక్తి - ముద్దనూరు

రైతులు సాగు చేసిన పంటలను నమోదు చేసుకోవడం వల్ల ఎంతో ప్రయోజనమని మండల వ్యవసాయ అధికారి వెంకట కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని కె.తిమ్మాపురంలో పంట నమోదు చేసుకున్న రైతులకు శుక్రవారం ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ 2023లో పంట నమోదు చేసుకున్న రైతులకు ధ్రువీకరణ పత్రాలు ఇస్తున్నామని చెప్పారు. కె.తిమ్మాపురం ఆర్‌బికెరె పరిధిలో 290 మంది రైతులకు ధ్రువీకరణ పత్రాలు ఇవ్వనున్నామని తెలిపారు. మండలం లో 4662 మంది రైతులు పంట నమోదు చేసుకున్నారన్నారు. ఈ ధ్రువీకరణ పత్రం పొందిన రైతులకు పంటల బీమా, నష్ట పరిహారం, రైతు భరోసా, పిఎం కిసాన్, సున్నా వడ్డీ పంట రుణాలు, విత్తనాలు,ఎరువులు మొదలైనవి పొందేందుకు అవకాశముందని చెప్పారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి - సింహాద్రిపురం

టపాసుల వ్యాపారులు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు పాటించకపోతే వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ మహబూబ్ బాషా పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ దీపావళి పండుగను పురస్కరించుకొని మండల కేంద్రమైన సింహాద్రిపురంలో ఆరుగురు లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకున్నారన్నారు. చట్ట విరుద్ధంగా లైసెన్స్ లేకుండా టపాసులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. టపాసులు విక్రయించే లైసెన్స్ దారులు తాత్కాలిక లైసెన్స్ అనుమతులు తీసుకుని, షాపుల వద్ద నీరు, ఇసుక, ఇతర అగ్నిమాపక సామాగ్రిని తప్పనిసరిగా సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయండి

సింహాద్రిపురం : ఈనెల 14 నుంచి 20 వరకు నిర్వహించే గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలని గ్రంథాల శాఖ అధికారి శేఖర్ కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ 56వ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, ఇతర పోటీలు నిర్వహించి విజేతలకు చివరి రోజున బహుమతులను అందజేస్తారన్నారు. పోటీలలో పాల్గొనే విద్యార్థులు తమ పేరును గ్రంథాలయంలో నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.

విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి- జమ్మలమడుగు

పట్టణంలో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు నాలుగున్నర గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు జమ్మలమడుగు విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.రాజగోపాల్, జమ్మలమడుగు అర్బన్ విద్యుత్ శాఖ ఎడిఇ రాజబాబు ఒక ప్రకటనలో తెలిపారు. మరమ్మతులు కారణంగా విద్యుత్ అంతరాయం కలుగుతుందని వ్యాపారస్తులు, రైతులు, పారిశ్రామికవేత్తలు మరియు ప్రజలు సహకరించాలని కోరారు.

మున్సిపల్ ఉద్యోగుల స్వచ్ఛ దీపావళి ప్రతిజ్ఞ

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

స్థానిక నగర పంచాయతీ కార్యాలయ భవన ప్రాంగణంలో మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్ రెడ్డి, కమిషనర్ పగడాల జగన్నాథ్ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది స్వచ్ఛ దీపావళి ప్రతిజ్ఞను ఆచరించారు. మట్టి ప్రతిమలు, సహజ సిద్ధమైన రంగులు ఉపయోగిస్తామని, సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగాన్ని తిర స్కరిస్తామని కార్మికులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఆర్ఓ గంగిరెడ్డి, శానిటరి ఇన్‌స్పెక్టర్ మధు కుమార్, మెప్మా టిఎంసి నాగేంద్రబాబు, మున్సిపల్ ఉద్యోగులు, సచివాలయ సిబ్బంది, మెప్మా ఆర్‌పిలు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.